ఔషధ శాస్త్రం పరిశోధనపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఎయు ఫార్మాసిటికల్స్ ప్రొఫెసర్ కె.ఈశ్వర్ కుమార్‌చే ఔషధ శాస్త్రం పరిశోధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ ఔషధ నాణ్యత రంగంలో ఫార్మకాలజీ విభాగం చాలా గొప్పదఅన్నారు. ఒక అంశాన్ని కనుగొన్న తర్వాత వాటిని మానవ శరీరంలో పనితనం నిర్దేశించక ముందు వాటి ఔషధ గుణాలను జంతువులపై ప్రయోగిస్తారని, ఇది పూర్తిగా ఫార్మాకాలజీ విభాగం చేస్తుందని వివరించారు. ప్రస్తుత రోజులలో జంతువులపై పరిశోధన, అనుకరణ ప్రయోగశాలలో విద్యార్థులకు అభ్యసించే విధంగా రూపుదిద్దారని తెలిపారు. అనేక అంశాలపై అధ్యాపకులకు, విద్యార్థులకు సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి.ద్వారకనాథరెడ్డి, ఆర్.ప్రదీప్ కుమార్, డాక్టర్ సి.సూర్య ప్రకాష్ రెడ్డి, వి.చిన్ని కృష్ణయ్య, ఎస్.సుధాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఈశ్వర్ కుమార్

కష్టాల.. ఖరీఫ్!

- పదును కోసం ఎదురుచూపు

- కడపలో 22, అన్నమయ్యలో 18 శాతమే విత్తనం

ఖరీఫ్ సీజన్ తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగుతోంది. జూన్ ప్రారంభంలో అధిక వర్షపాతం నమోదు కావడం, జులైలో అత్యల్ప వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జూన్‌లో ఆశించిన వర్షాలు నమోదు కావడం ఆశలు రేకెత్తించింది. నాలుగో వారం నుంచి జులై వరకు వర్షపాతం మందగించడంతో సాగు ఆశించిన రీతిలో సాగలేదు. ఆగస్టులోనైనా ఆశించిన వర్షపాతం కురుస్తుందనే ఆశాభావంతో రైతాంగం ఎదురుచూస్తోంది. ప్రతి రోజూ ఆకాశం కారు మబ్బులతో ఆశలు రేకెత్తించడం, చివరకు ఉస్సూరుమనిపించడం పరిపాటిగా మారింది. ఇటువంటి వ్యతిరిక్త పరస్థితుల్లో కడప జిల్లాలో 22.77 శాతం, అన్నమయ్యలో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జులై నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో విత్తనం పడాల్సిన తరుణంలో మేఘాలు ఊరించి ఉస్సూరుమనిపిస్తుండడం రైతుల్లో ఆందోళన నెలకొంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉభయ జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ నత్తనడకన సాగుతోంది. కడప జిల్లాలో 1,85,716 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 1,61,612 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేయాలనేది వ్యవసాయ శాఖల లక్ష్యం. కడప జిల్లాలో జూన్, జులై మాసాల్లో నుంచి 44,286 ఎకరాల్లోనే విత్తనం పడింది. కడపలో 22.77 శాతం, అన్నమయ్య జిల్లాలో 28,403 ఎకరాల్లోనే విత్తనం పడింది. కడప జిల్లాలో 22.77 శాతం, అన్నమయ్య జిల్లాల్లో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. ఉభయ జిల్లాల్లో

మిగిలిన పొలమంతా బీడుగా దర్శనమిస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఉభయ జిల్లాల రైతాంగం సాగుకు సన్నద్ధమైంది. పొలంలో విత్తనం విత్తడానికి అన్ని విధాలుగా సిద్ధమైన తరుణంలో మేఘం ముఖం చాటేయడం నిరుత్సాహాన్ని కలిగించింది. కడప జిల్లాలో ప్రధాన పంట వరి పంట 76,992 ఎకరాలకు గానూ 8,049 ఎకరాలు, వేరుశనగ పంట 14,748 ఎకరాల్లో సాగుకుగానూ 5,789 ఎకరాలు, పత్తి 24,086 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా, 14,133 ఎకరాలో మాత్రమే విత్తనం పడింది. అన్నమయ్య జిల్లాలో 1,61,612 ఎకరాల్లో పంటల సాగు చేయడం వ్యవసాయ శాఖ లక్ష్యం. ఖరీఫ్ సీజన్ మొదలు నుంచి నేటి వరకు 28 వేల ఎకరాల్లోనే విత్తనం పడింది. ఈలెక్కన జిల్లాలో 18.10 శాతం విస్తీర్ణంలోనే విత్తనం పడింది. జిల్లా ప్రధాన పంట వేరుశనగ. జిల్లాలో 1,05,844 ఎకరాల్లో సాగు కావాల్సి ఉండగా 19,283 ఎకరాల్లోనే విత్తనం పడింది. 18.22 శాతం విస్తీర్ణంలో విత్తనం పండింది. మిగిలిన పొలమతా బీళ్లుగానే దర్శనమిస్తోంది.

జులైలో వర్షాభావం వెంటాడింది. 96.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 37.8 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు కొనసాగుతోంది. ఫలితంగా కడప జిల్లాలో ఖరీఫ్ మందగమనంలో సాగుతోంది. కడప జిల్లాలో 36 మండలాలు ఉన్నాయి. ఇందులో ఒక నెలలో కురవాల్సిన వర్షపాతాన్ని, రెండు, మూడు రోజుల్లో కురవడం తరువాత ముఖం చాటేయడంతో దుక్కులు చదును చేసుకోవడానికి సరిపోతోంది. విత్తనం వేయడానికి మరో పదునుపాటు కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ఫలితంగా పంటల సాగు నత్తకనడకన సాగుతోంది. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉన్నాయి. ఇందులో తొమ్మిది మండలాలు సర్‌ప్లస్ వర్షపాతాన్ని కలిగి ఉన్నాయి. మరో 11 మండలాలు సాధారణ వర్షపాతాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం. మిగిలిన 10 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రైల్వేకోడూరు, మదనపల్లి ప్రాంతాలు మినహాయిస్తే మిగిలిన మండలాలన్నీ మెట్టప్రాంతాలు కావడంతో వేరుశనగ సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడింది. వేరుశనగ ఆశాజనకంగా సాగు కావడం గమనార్హం. అన్నమయ్య జిల్లా భిన్నమైన బౌగోళిక వాతావరణ పరిస్థితులను కలిగి ఉన్న నేపథ్యంలో వేరుశనగ ఆశావహంగా సాగు కావడం గమనార్హం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అరకొర వర్షానికి వేరుశనగ సాగుకు వాతావరణం అనుకూ లించడంతో అంతంత మాత్రమే పంటల సాగు విస్తీర్ణం కనిపిస్తోందని చెప్పవచ్చు.

అర్హులందరికీ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజా శక్తి రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేసి పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడు లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులందరికీ ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి ముంగిటకు వెళ్లి పెన్షన్లు అందజేస్తామని చెప్పారు. రాబోయే రోజులలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేస్తామని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 40 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛనుకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వచ్చేనెల వారికి కూడా పింఛను అందజేస్తామని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఇవే కాక ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఒకటవ వార్డు,మాసపేట, అబ్బవరం, బాదం చెట్టువీధి, 4వ వార్డు కొత్తపల్లి, పాత రాయచోటి, మసీద్ వార్డు, కె.రామాపురం, ఎస్ఎన్ కాలనీ, సంబేపల్లి గ్రామంలోని నామాలగుట్ట దళితవాడలోలబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీవో రంగస్వామి, డిఆర్డిఎ పిడి సత్యనారాయణ, డాక్టర్ విద్యాధర్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళకు పింఛను పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

టెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మైనార్టీల్లో విద్యా చైతన్యం రావాలని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాలలో టెట్ ఉచిత శిక్షణ కేంద్రాలను స్థాపించిందన్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల కోసం తన సొంత ఖర్చులతో భోజన, వసతి ఏర్పాటుతో పాటు వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ కేంద్రంలో వంద మందికే అవకాశం ఉండగా 150కు పైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని రూటా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, కోర్స్ డైరెక్టర్ ఎస్.షాజహాన్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హుమాయున్ తెలపడంతో సీట్ల సంఖ్యను పెంచి ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాజహాన్, విద్యుత్ శాఖ డిఇ గంగాధర్, కౌన్సిలర్ కరీముల్లా, రూటా రాష్ట్ర కార్యదర్శి పఠాన్ మహమ్మద్‌ఖాన్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హుమాయూన్,సైదాబాను, హాఫీజ్, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, అక్బర్ ఖాన్, దాదు, మహమ్మదీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న స్కౌట్ విద్యార్థులు

స్కౌట్ విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి : మంత్రి

ప్రజాశక్తి-సంబేపల్లి (రాయచోటి)

స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకుని రోల్ మోడల్‌గా ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. గురువారం ఉదయ సంబేపల్లి మండల కేంద్రంలో స్కౌట్ విద్యార్థులు, అధికారులతో కలిసి ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే వేడుకలలో పాల్గొన్నారు. మంత్రిని స్కౌట్ ఉద్యమంలోనికి ఆహ్వానిస్తూ స్కార్ఫ్ (కండువా)ను ఆయనకు ధరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చి దిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుం దన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూర తాయన్నారు. విద్యార్థులలో మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. స్కౌట్స్ అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా గైడ్ విద్యార్థులు ప్రదర్శించిన స్కౌట్ కలర్ పార్టీ పలువురిని ఆకర్షించింది. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహా రెడ్డి, జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమి షనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్ హేమలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీలో తిన్న సొమ్మంతా కక్కిస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పీలేరు

గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు తిన్న నిధులన్నీ కక్కిస్తామని పీలేరు గ్రామ పంచాయతీలో రూ.3 కోట్లు నిధుల దుర్వినియోగంపై శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన కిషోర్ తొలిసారిగా పీలేరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేపించి, నిధులు పక్కదోవ పట్టించి, వైసిపి నాయకుల కుటుంబ సభ్యులపై, కట్టుకున్న భార్యల పేర్లు పెట్టి నిధులు దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కారుకు కూడా పంచాయతీ నిధులతో డీజిల్ పట్టించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ జరిపించి, కఠిన చర్యలు తీసుకుంటామని మండిపడ్డారు. ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే ఎవరు వార్డు మెంబర్, ఎవరు సర్పంచ్ అన్నది ప్రజలకు తెలిసేదని, అలా కాకుండా దౌర్జన్యంగా ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడి, బెదిరించి కుర్చీ మీద కూర్చోవడం పద్ధతి కాదని చెప్పారు. ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని, జరిగిన అవినీతిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. సామరస్యంగా పంచాయతీ అభివృద్ధికి సమిష్టి కృషితో అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లి డిఎల్‌పిఒ నాగరాజ, ఇఒ గురుమోహన్, సర్పంచ్ జీనత్ షఫీ, పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా : 'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమారెడ్డి అన్నారు. పీలేరులో కొత్తగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వైద్యులతో సమావేశమయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనలోనే ఈ వంద పడకల ఆసుపత్రి మంజూరైన విషయాన్ని వైద్యులకు గుర్తుచేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి ఆసుపత్రి ఆవరణంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు అవసరం ఉందని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం నుండి వైద్యులు ఉండరని తన దృష్టికి వచ్చిందని, సమయ పాలనను పాటిస్తూ, రోగులకు వైద్యులు అన్నివేళల్లో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణ సమస్యలు తన వరకు రాకుండా చూసుకోవాల్సి బాధ్యత వైద్యులపై ఉందని అన్నారు. అనంతరం ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు ఎమ్మెల్యేను కలిసి తమకు కాంట్రాక్టర్ నుంచి వేతనాలు సకాలంలో అందడం లేదని, ఆ సమస్యను పరిష్కరించి నెల నెల జీతం అందేలా చూడాలని, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఆర్ఎంఒ డాక్టర్ సరస్వతి, డాక్టర్ ఈశ్వర సురేంద్ర, డాక్టర్ శివయ్య, డాక్టర్ శ్వేతారాణి, డాక్టర్ రూపేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస గుప్త, డాక్టర్ సహదేవయ్య, డాక్టర్ శ్రమంత్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

వాల్మీకిపురం : కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కీర్తన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎపి వాల్మీకి సంఘం, దృష్టి అగర్వాల్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నేతృత్వంలో చిప్పిలి ఎంపిపి, స్కూల్ హెచ్ఎం శారద సహకారంతో వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దల జయసింహ పర్యవేక్షణలో చిప్పిలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే 5 ఇంద్రియాలలో ప్రధానమైనది చూపు బాగుండాలన్నారు. తద్వారా ప్రజల ఆర్థిక పురోగతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కంటి వైద్య శిబిరానికి సహకరించిన దృష్టి డాక్టర్ అగర్వాల్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వంశీధర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ఇమ్మ్యానియల్, ఆప్తోమెట్రిస్ట్ రాజశేఖర్, టీచర్ హేమలత, స్కూల్ ఆయా రాధ మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఎంపిపి స్కూల్ పిల్లలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కొత్తవుడుం శంకర, వలసల మంజునాథ్, నరసింహులు, నిర్మలమ్మ, గీత, విశ్వనాథ్, వెంకటమ్మ, శ్రీనివాసులు, సద్దల నరసింహులు పాల్గొన్నారు.

95 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

వాల్మీకిపురం: శ్రీ షిరిడి సాయి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 95 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 20 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు డాక్టర్ కీర్తన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-పీలేరు

మనం ఇచ్చే రక్తంతో అత్యవసర పరిస్థితుల్లోని మరికొందరి ప్రాణాలను కాపాడవచ్చని జనసేన పార్టీ పీలేరు నియోజకవర్గం బాధ్యులు బెజవాడ దినేష్ అన్నారు. గురువారం పీలేరులో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కలప రవి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిపారు. స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులకు, బాలింతలకు అన్నదానం చేశారు. అనంతరం జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎందరికో ప్రాణదానం చేసినట్లు అవుతుందని దినేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షుడు మోహన్‌కృష్ణ, డాక్టర్ మురళీకృష్ణ, గురుమోహన్, ధన శేఖర్, చిరంజీవి, దేవని ప్రభాకర్, జబీర్, బాలు, మహేష్, గజేంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన బెజవాడ దినేష్

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మనూజ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ

ప్రజాశక్తి-మదనపల్లి

పురపాలక సంఘంలోని వార్డు సభ్యులందరూ డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకునేందుకు కోసం వార్డు సభ్యులందరూ తమ వార్డులలో ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ అన్నారు. గురువారం స్థానిక కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు ఉన్నాయని, వాటిని అదుపులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ నూర్ ఆజం కోరగా ప్రత్యేక చర్యలు చేపడతామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం మాట్లాడుతూ తమ వార్డులలో జరిగే అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన వార్డులోని దొంతివీధిలో నిర్మిస్తున్న వైద్యశాల భవన నిర్మిస్తున్నారన్నారు. అక్కడ ఉపయోగిస్తున్న సిమెంట్ ఇటుకలు నాణ్యతగా లేవని తగు చర్యలు తీసుకోవాలని డిఇని కోరారు. అనంతరం అజెండాలోని 55 అంశాలలో ఒక అంశం మినహా అన్నింటికీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత స్థాయి అధికారులను విచారించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రెవెన్యూ రికార్డులు కాల్చివేసిన ఘటనలో ఉన్నత స్థాయి అధికారులను విచారించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేసేందుకు వచ్చిన బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఘటనపై భూ బాధితులకు అండగా ఉంటామన్నారు. 4వ తేదీన భూబాదితుల సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో భూకబ్జాదారులు రెవెన్యూ ప్రధాన అధికారులు కలిసి రెవెన్యూ రికార్డులు గోల్ మాల్ చేశారని, ఈ విషయాలు ఏక్కడ బయటకు వస్తుందో నని పథకం ప్రకారమే కాల్చేశారని ఆరోపించారు. ప్రభుత్వం సత్వరమే స్పందించినప్పటికీ కేవలం కింద స్థాయి అధికారులను మాత్రమే దోషులుగా చూపించారని, ఈ జిల్లాలో పూర్వపు కలెక్టర్‌గా పనిచేసిన గిరీషను ఎందుకు దర్యాప్తు చేయలేదని ప్రశ్నించారు. కింద స్థాయి అధికారులను బూచిగా చూపించి కబ్జాదారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అనుమానాన్ని వ్యక్తం చేశారు. భూకబ్జాదారుల బాధితులు వందలాది మందిగా సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వీరికి న్యాయం జరిగేంత వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబ శివ, నియోజకవర్గ కార్యదర్శి మురళి, మాధవ్, బాధితులు శివరామరెడ్డి, లక్ష్మి, సైసావల్లి, బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ ఇఇకి ఘన సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె డివిజన్ విద్యుత్ శాఖ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్‌ను గురువారం ఒసి అసోసియేషన్ సంఘం సభ్యులు కలిసి పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యుత్ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకొస్తామని వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ యూనియన్ నాయకులు కార్యదర్శి శేషాద్రి నాగరాజు, రఘు, శ్రీనివాసులు, శ్రీపతి, శాస్త్రి, హరినాథ్ రెడ్డి, శివమూర్తి, రవీంద్రనాథ్ రాజు, ఎర్రంరెడ్డి, రెడ్డి భాస్కర్, మురళీధర్, సాయి ప్రతాప్ పాల్గొన్నారు.

గోదామును తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ వైకోమ్ నిధియాదేవి

బియ్యం గోదాములో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

సబ్ కలెక్టర్ వైకోమ్‌నిధియాదేవి రేషన్ బియ్యం గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాములో నిల్వ ఉన్న రేషన్ బియ్యం బస్తాలను వాటికి సంబంధించిన రికార్డులను సబ్‌కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు దారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్‌పంపిణీలో అవకతవలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ రెడ్డిప్రసాద్, గోడౌన్ డిటి ఆర్యూరం, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ప్రజాశక్తి-రామసముద్రం

మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం మదనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్‌బాషా గ్రామ మండల స్థాయి అధికారులతో తాగునీరు, పారిశుద్ధ్యం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడా తాగునీరు, పారిశుద్ధ్యం పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని అన్నారు. రకరకాల సమస్యలతో వచ్చే వినతిపత్రాలను ప్రతి పంచాయతీ కార్యదర్శి రిజిస్టర్‌లో నమోదు చేసే సమస్యలు పరిష్కారానికి కృషి చేయా లని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్‌గౌడ్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, చిన్నాస్వామి, మాజీ జడ్పిటిసి శివశంకర్, నారాయణ రెడ్డి, కృష్ణంరాజు పాల్గొన్నారు

ఆన్‌లైన్ పనిచేయక ఆగిన బ్యాంక్ సేవలు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలో నూలివీడు, గాలివీడులో ఏపిజిబి బ్యాంక్‌లో ఆన్‌లైన్‌పనిచేయక పోవ డంతో బ్యాంక్ లావా దేవీలు నిలిచి పోయాయి. బ్యాంక్‌కు తాళం వేసే పరిస్థి ఏర్ప డింది. గత మూడు రోజులుగా ఇంటర్నెట్ పనిచేయడం లేదని బ్యాంక్ సిబ్బం ది ఖాతాదారులకు సమాచారం అందిస్తున్నారు.

ఎస్‌సి వర్గీకరణపై 'సుప్రీం' తీర్పు చారిత్రాత్మకం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎస్‌సి వర్గీకరణ పై గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వెంగళ్ల శివయ్య తెలిపారు. ఎన్‌టిఆర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డప్పులు మోగిస్తూ బాణాసంచా పేల్చి నృత్యాలు చేసుకుంటూ పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలోశివయ్య, చేమూరి వెంకటేష్, మందా శివయ్య, బాలిపోగు సుబ్బయ్య, వడ్డె పెంచలయ్య, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు. **రాయచోటి** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టును తీర్పును స్వాగతిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఎస్.రామాంజనేయులు అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్దన వున్న అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఎంఆర్‌పిఎస్, ఎస్‌సి శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు మల్లెల రమణ, వీరబల్లి వెంకటరమణ, టీచర్ రోశయ్య, మాజీ సెక్రటరీ రాజా, ఎంఇఎఫ్ హరిబాబు, రూప్నీ నాయకులు దొడ్డి సురేష్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట** : ఎస్‌సి వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జ్యోతి బస్టాండ్ వద్ద ఎంఆర్‌పిఎస్ కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లుమాదిగ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, భవాని, వెంకటేష్, పలకరవి, త్రేసు ఆంజనేయులు, మల్లిమొగ్గ వెంకటరమణ, ఓబు లేసు, గంగులప్ప, ఇల్ల రమణ, రామాంజులు,టిడిపి నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు సొట్ట సురేంద్రబాబు పాల్గొన్నారు. **సుండుపల్లి** : వర్గీకరణ పై గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు నాగరాజుమాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నాగేశ్వర మాదిగ, నియోజకవర్గ నాయకులు మాతయ్య మాదిగ ఎమ్‌ఎస్‌ఎఫ్ దళిత నాయ కుడు వీర నాగయ్య విశ్వనాథ్ మాదిగ ఆధ్వర్యంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హర్షం వ్యక్తం చేశారు. **తంబళ్లపల్లి** : సుప్రీంకోర్టు ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హరిత సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ నినాదాలు చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా ఎస్‌సి వర్గీకరణకులంలో వెంగిస పోరాటం చేశామన్నారు. ఇన్నాళ్లకు సుప్రీం కోర్టు ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం హర్షణీయమని నాయకులు వెంకటప్ప, సుధాకర్ ,బొజ్జప్ప, మల్లికార్జున, అన్నారు. స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, శ్రీనివాసులు, రామచంద్ర, ఉత్తమరెడ్డి పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : 'మండిపల్లి'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఉపాధికూలీల సమస్యలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి

లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి మండలం లోని ఎన ముల వాండ్లపల్లి, అనం తపురం, ఈడిగపల్లి, జిజి.రాశిపల్లి, వడ్డేపల్లి, లక్కిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాబోయే ఐదు సంవత్సరాలలో లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నమయ్య జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తామని అన్నారు. మంత్రికి వినతులు వెల్లువెత్తాయి. గద్దగుండ్ల రాసిపల్లె చెందిన ఉపాధి హామీ కూలీలు వేతనాలు రాలేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. మంత్రి సంబంధిత శాఖ అధికా రులకు ఫోన్ చేసి తక్షణమే ఉపాధి కూలీలు ఆలస్యం లేకుండా చూడాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి దారి లేదని మంత్రికి కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ విన్నవించగా సంబంధిత శాఖ అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాయచోటి అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ పార్ట్ టైం టీచర్ సునీత కాంటాక్ట్ రెన్యువల్‌కు ఒకటిన్నర లక్షల రూపా యలు లంచం ఇవ్వలేదని తన కాంటాక్ట్ చేయకుండా రెన్యువల్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. సంబంధిత అధి.కారులతో మాట్లాడి న్యాయం చేస్తామని సునీతకు హామీ ఇచ్చారు. యేసు అనే వ్యక్తి లక్కిరెడ్డిపల్లి టౌన్ పరిధిలోని 713 సర్వే నెంబర్లు ప్రభుత్వం ఇచ్చిన డీకేటి స్థలాన్ని కబ్జా చేశారని మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రతి ఒక్కరి విన్నపాలు స్వీకరిం చిన మంత్రి వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆరిపుల్లా, జెకె, నసిరుద్దీన్, అమీర్, కాంట్రాక్ట్ రాజు, ఓబులేసు, లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ఎస్ఐ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

RAYACHOTY MUNICIPALITY

'ap eprocurement Tender Notice'

Rc.No.732/E1/2023 Dt. 01.08.2024

Sl.No.	Name of the Grant	No.of Works
1	General Funds	03

Contact: Municipal Assistant Engineer, Rayachoty Municipality.
Further details can be seen **www.apeprocurement.gov.in**
Bid document download start date & time : 01/08/2024@10.00 AM
Bid document download end date & time : 05/08/2024@10.00 AM
Bid submission closing date & time : 05/08/2024@10.30 AM

COMMISSIONER
RAYACHOTY MUNICIPALITY

లేగ దూడపై అడవి జంతువు దాడి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

అడవి జంతువు దాడిలో గాయపడిన మేకపోతు, లేగదూడ

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

లేగదూడ, ఓ మేకపోతుపై అడవి జంతువు దాడి చేసిన సంఘట న మండలం లోని ముష్టూరు పంచాయతీ మర్రిబండ వద్ద జరిగింది. ఈ సమాచారం అందుకున్న వాయల్పాడు సెక్షన్ అటవీశాఖ అధికారి సుధాకర, నూరుకుప్పలకొండ బీట్ ఆఫీసర్ శోభారాణి, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సంచ రించిన జంతువు ఆనవాళ్ళ కోసం వెతికారు. మర్రిబండకు చెందిన బాధితుడు రైతు మండ్యం శ్రీరాములు మాట్లాడుతూ మర్రిబండకు సమీ పంలోని అటవీ ప్రాంతం వద్ద కొండ కింద తన బోరు వద్ద చిన్నపాటి గుడిసెను వేసుకొని, పశువులను మేకలను అక్కడ ఉంచడం జరుగుతున్నాదని అన్నారు. వరి పొలానికి నీరు పెట్టడానికి తాను అక్కడే ఉన్నానని, గురు వారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో ఓ అడవి జంతువు గుడి సెలోని లేగ దూడపై, మేకపోతుపై దాడి చేయడంతో, తాను అదిలించగా తన పెంపుడు కుక్క దానిని తరిముకుంటూ వెళ్లిందన్నారు. కానీ కొద్ది సమ యానికి తన పెంపుడు కుక్క కూడా కనపడలేదని తెలిపారు. చిరుత పులే తన లేగ దూడ, మేకపోతుపై దాడి చేసిందని భావించి అటవీశాఖ అధికారులకు, రెవెన్యూ అధికారులకు సమా చారం ఇచ్చినట్లు తెలి పారు. సమాచారం అందుకున్న నూరుకు ప్పల కొండ బీట్ అటవీశాఖ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని ఘటనలకు సంబంధించిన ఆనవాళ్లను పరిశీలించారు. చిరుత పులి దాడి చేసినట్లుగా ఆనవాళ్లు దొరకలేదని, తోడేలు లేదా హైనా దాడి చేసి ఉండవచ్చని అటవీశాఖ అధికారులు తెలిపారు. రైతుల కూడా అటవీ ప్రాంతానికి సమీపంలో పశువులను, మేకలను ఉంచరా దని, గ్రామాల్లోనే ఉంచు కోవాలని సూచించారు. అటవీశాఖ అధికారులు కూడా రాత్రి వేళల్లో గస్తీలు నిర్వహి స్తున్నారని, ఏదైనా అనుమానిత సమాచారం ఉంటే వెంటనే తెలియ జేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుధాకర, బీట్ ఆఫీసర్ శోభా రాణి, ఎబిఒ హరిశంకర్‌రెడ్డి, ఎఎస్ఐ జిల్లానిబాషా, విఆర్ఒ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించాలని నిరసన

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామప్రజలు

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని మానేవారిపల్లి పంచాయతీ చిట్టెంవారిపల్లి గ్రామస్తులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో దారి సమస్యను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. దారి సమస్యపై గ్రామ స్తులు మాట్లాడుతూ చిట్టెంవారిపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రధాన దారి అక్రమించుకున్నారని తెలిపారు. పట్రపల్లి రోడ్డు నుండి చిట్టెంవారిపల్లి, చిన పల్లి మీదుగా రామసముద్రం వెళ్లే రోడ్డులో మరుగు దొడ్లు నిర్మాణం చేప ట్టి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. 199/3 లో గ్రామ ప్రజల సౌకర్యార్థం పంటలు నూర్పిడి చేసే బండను సైతం మట్టితో పూడ్చివేసి అక్రమించుకున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి దారి సమస్యను పరిస్కరించాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ శ్రీనివాస్‌రావు కు వినతిపత్రం అందించారు.

సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి

సుండుపల్లి: మండలంలోని పెదినేనికాల్వ గ్రామపంచాయతీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ జనసేన వీరమహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి సురేష్‌బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదినేని కాల్వ గ్రామ పంచాయతీ ఈడిగపల్లి, కొత్తపల్లి, బెస్తపల్లిలో రోడ్లు చాలా అధ్వంగా వున్నాయి, ఈ గ్రామాలలో ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. రాత్రి వేళల్లో వీధిలైట్లు లేక పోవడంతో రోడ్లన్నీ గుంతల మయంగా ఉండటంతో వాహనదారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మణి, చింతమాని లక్ష్మిదేవి, సావిత్రి, రాజమ్మ, చంద్రకళ, యస్.సావిత్రి, జి.సావిత్రి, నాగరాజా, నారాయుడు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో అధిక దిగుబడులు

- కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల

ప్రజాశక్తి-కలికిరి

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే పంటలలో అధిక దిగుబడులు రాబట్టుకోవచ్చని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల సూచించారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కెవికె ప్రోగ్రాం కో-ఆర్డి నేటర్ డాక్టర్ కె.మంజుల కెవికె శాస్త్రవేత్తలు ఎస్.సోముశేఖర్‌బాబు, వై.పీరు సాహెబ్, కె.మాధురి మండలంలోని పతేగడ, పాలెం గ్రామాల్లో వేరుశనగ, టమోటా వంకాయ పంటలను సందర్శించి ఆయా పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు సూచిం చారు. ప్రస్తుతం వేరుశన ఎక్కువ విస్తీర్ణం పూతదశలో ఉన్నందున ఈ సమయం లో నీరు అందుబాటులో వున్నవారు నీటి తడి ఇవ్వాలని, అదే సమయంలో పొడి చేసిన జిప్సంను 200 కిలోలు ఎకరాకు వేయాలన్నారు. గత కొన్ని రోజులుగా వాతావరణం మేఘావృత్తమై ఉండడం వలన వేరుశనగలో నీటి తడులు ఉన్న పొలాలలో మొగ్గ తొలుచు పురుగు నష్ట లక్షణాలు గమనించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వంగలో ఆకులపై బీటెల్స్, ఆకు తినే గొంగళి పురుగులు చేసిన రంధ్రాలు గమనించి నివారణగా నవలురాన్ 1 మి.ల్లీ/లీటరు నీటిలోకలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చు అని తెలిపారు. వాయ ల్పాడు మండలం మూరెవాండ్లపల్లిలో వర్షాధారపు వేరుశనగను సంద ర్శించి పురుగు ఉధృతి ఏమీ లేదని తెగుళ్ల కూడా అతి తక్కువగా ఉన్నట్లు గమనించినట్లు చెప్పారు. విత్తన శుద్ధి చేశామని చాలా ఉపయోగకరమని రైతు అభిప్రాయం వ్యక్తం చేశారు. దుబ్బుదశలో ఉన్న వరి పంటను సందర్శించారు. పంటలో కొంత భాగం గిడసబారి, ఆకులు తుప్పు మచ్చలతో, ఎండిన అంచు లతో గమనించినట్లు తెలిపారు. ఈ సమస్యను జింకు, పొటాష్ లోపంగా నిర్ధారి ంచారు. జింకు 2 గ్రాములు, 5గ్రాముల 13-0-45 ఒక లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ : 'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు అందజేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని లక్ష్మీపురం, మోడల్ కాలనీల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుకీ సామాజిక పింఛన్ అందించడమే కూటమి పార్టీల ధ్యేయమని అన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల్లో పింఛన్ పథకం ఒకటని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల పింఛన్ల పంపిణీ ఒక్క రోజులోనే 98 శాతం పంపిణీ పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎంపిడిఒ ఉపేంద్రరెడ్డి, మాజీ జడ్‌పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డిబాషా, టిడిపి నాయకులు ఎ.అమర్నాథ్‌రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి, కెజిఎన్ౌండ్డిబాషా, పు రామ్మూర్తి, రమణా రెడ్డి, తెలుగు మహిళానాయకులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** సంక్షేమ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మండలంలోని ఆచార్లపల్లె, ఎర్రాతివారి పల్లె, బండ్లపైలో రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, డిపిఒ ధనలక్ష్మి పాల్గొన్నారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛను అందించారు. కార్యక్రమంలో రాచవేటివారి పల్లె సర్పంచ్ సుబ్రమణ్యం (మధు), మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, బిసి సాధికార సమితి జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మన్న, మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి, డిపిఒ ధనలక్ష్మి, ఎంపిడిఒ షాలేట్, డిటి తపస్వని అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లె, నిమ్మనపల్లె మండలాల్లోని పలు ప్రాంతాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజనహాన్‌బాషా పాల్గొన్నారు. పట్టణంలోని బర్మా వీధి, బాలాజీ కాలనీ, ఎస్బీఐ కాలనీ, కృష్ణానగర్, వర్మ వీధి, బసినికొండ, ఈశ్వరమ్మ కాలనీ అదేవిధంగా నిమ్మనపల్లె మండలంలోని ఆచార్లపల్లి, ఎర్రాతివారిపల్లి, బండ్లపై తదితర ప్రాంతాల్లో పింఛన్ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు, వితంతు, విభిన్న ప్రతిభావంతులకు పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జైభీమ్‌కాలనీలో కేక్‌కట్ చేసి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్, కంచి లోకేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ బంగారు వెంకటరమణ, సీడ్ మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు. **కలకడ :** మండలంలో గ్రామసచివాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేశారు. **కలికిరి:** పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలని సబ్‌కలెక్టర్ మేఘ స్వరూపు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మర్రికుంటపల్లి సచివాలయం పరిధి లోని వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు పింఛన్లు అందించారు. పక్కనే ఉన్న విద్యా ర్థులతో సరదాగా మాట్లాడుతూ క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని తెలిపారు. మొదటిరోజు కలికిరిలో 98 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ రామకృష్ణ తెలిపారు. **చిన్నమండెం:** మండలంలోని అన్ని పంచాయతీలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి సచివాలయ సిబ్బంది పింఛన్లను మండలంలోని గ్రామస్థాయి నాయకులతో కలిసి ప్రతి లబ్ధిదారుడికి ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించారు. **వీరబల్లి:** మండల కేంద్రమైన వీరబల్లి, వంగిమళ్ళ పెద్ద మాది గపలెలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి, కల్లూరు రామ్మోహన్‌రెడ్డిలు పాల్గొని లబ్దిదారులకు పింఛన్ అందించారు.

మురుగునీటి కాలువను పరిశీలిస్తున్న డిపిఒ ధనలక్ష్మి

ఆదర్శవంతంగా నిమ్మనపల్లి పంచాయతీ : డిపిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండల కేంద్రమైన నిమ్మనపల్లె పంచాయతీని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని డిపిఒ ధనలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాచవేటివారి పల్లె, రెడ్డివారిపల్లె పంచాయతీలలో స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం నిమ్మనపల్లి పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్‌పాపులమ్మ భర్త మల్లప్పతో కలసి తనిఖీ చేశారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ ఎరువును తయారుచేసి, విక్రయించి సంపద సృష్టించాలని ఆదేశించారు. పంచాయతీ 'విజువలి క్లీన్డ్ విలేజ్' కార్యక్రమానికి ఎంపికైందని అన్నారు. ఎక్కడా కూడా అపరిశుభ్రతకు తావు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. నిమ్మనపల్లి, వెంగళవారికురవపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచు పాపులమ్మ మల్లప్ప, ఇఒపిఆర్‌డి చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

జూనియర్ కళాశాలలో పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - రామసముద్రం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు బంగారుబాట వేసుకో వడా నికి ఇంటర్ విద్య చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణంరాజు, చిన్నాస్వామి, సుదర్శన్, నారాయణస్వామి, రాజేష్‌స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎపివిబిఎస్ మండల అధ్యక్షులుగా మధు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం తంబళ్లపల్లి మండల అధ్యక్షులుగా పరస్తోపు పంచాయతీ బోయపల్లికి చెందిన టి.మధు నియమితులయ్యారు. ఈ మేరకు ఎంపి విబిఎస్ రాష్ట్ర హైపర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనిఖీ అవకాశం కల్పించిన వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తూనే వారి అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి -నందలూరు

ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం ఉదయం మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జయలలిత కుమారి, మండల విద్యా శాఖ అధికారి నాగయ్యలు విడుదల చేశారు. ఈనెల 8న జరగనున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల కోసమై ఈ ప్రకటన విడుదల చేసినట్లు వారు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను విడుదల చేసి, ఐదో తేదీన అభ్యంతరాలను స్వీకరించనున్నామని, ఈమేరకు ఓటర్లందరికి ఆహ్వానాలను పంపను న్నామని ఎర్కొన్నారు.కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులు, బాలికల జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంఇఒ-2 నాగసుబ్బరాయుడు కోరారు. గురువారం కోటకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరుపై హెచ్‌ఎం సురేంద్రబాబును ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం మెనూ మేరకు వడ్డించాలని సూచనలు ఇచ్చారు. తరగతిగదిలో పిల్లల అభ్యసన స్థాయిని గుర్తించేందుకు పలు రకాల ప్రశ్నలు వేశారు. సక్రమంగా సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ-2 నాగసుబ్బరాయుడు

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని సబ్ కలెక్టర్ వైకోం నిధియాదేవి అన్నారు. సిడిపిఒ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి వారం రోజులపాటు తల్లిపాల వారోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను గురించి, తల్లిపాల బిడ్డకు పట్టించడం వలన బిడ్డకు తల్లికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సిడిపిఒ టిపి.సౌభాగ్యమ్మ మాట్లాడుతూ అముర్రుపాలను బిడ్డకు పట్టించడం వలన కలిగే ప్రయోజనాలు తల్లులకు వారి బంధువులకు అవగాహన కల్పించాలని అన్నారు. డాక్టర్ అయేషా మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లి పాలు మొదట టీకా అని దాని వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు, ఆశా కార్య ర్తలు, అంగ న్వాడీ సూపర్‌వైజర్‌లు సి.అనసూయ, ఒ.మణెమ్మ, ఎం.గుణవతి, కె.యశోద, వెంకట రత్న మ్మ, సుబ్బలక్ష్మి, జయలక్ష్మి పాల్గొన్నారు. **కలకడ:** తల్లి పాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.వి.కిషోర్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముడియంవారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు వరం లాంటిదని ప్రతి తల్లి ఈ విషయం గుర్తించాలని పేర్కొన్నారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు మొదలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి జి.జయరామయ్య హెల్త్ సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, పిహెచ్‌ఎంకె సుబ్బరత్న, ఎంఎల్‌హెచ్‌పి కె.కనకమ్మ, ఆరోగ్యకార్యకర్తలు శివప్రసాద్‌బాబు, జె.భాగ్యమ్మ, డేటా ఎంట్రీ రోజా, యుపి స్కూల్ టీచర్లు శ్రీని వాసులు, నజీర్, అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత, సునీత, ఆశా కార్యకర్తలు గౌస్య, అనం తరాణి పాల్గొన్నారు. **సుండుపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లిపాలు వారోత్సవాలు విజయవంతం చేయాలని ఐసిడిసి సూపర్వైజర్ వెంకట లక్ష్మమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు. **రామాపురం :** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లి ఐసిడిస్ సిడిపిఒ పద్మవతి పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ కుమ్మరపల్లి పంచాయతీ మిద్దకాడపల్లిలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల దినోత్సవ న్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వై జర్లు తులసమ్మ, పద్మజరాణి హుస్సేనమ్మ, సుజాతరెడ్డి, ఎంహె చ్ఎల్‌పి ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:** మండల కేంద్రంలో వాల్మీకిపురం ప్రాజెక్ట్ సూపర్వైజర్ అరుంధతి కలికిరి సెంటర్‌లో పిల్లల తల్లుల కు తల్లిపాల వారోత్స వాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్త జి.పార్వతి, ఆయా జి.పద్మ, చిన్నపిల్లలు, తల్లులు పాల్గొన్నారు. **పీలేరు:** తల్లిపాలను బిడ్డకు పట్టిచ్చే సంస్కృతిని కాపాడుకుందామని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో బాగంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించి, తలుపుల అంగన్వాడీ కేంద్రములో తల్లులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అర్ధగంటలోపు ఇచ్చే ముర్రు పాలలో ఎ,సి,డి,ఇ,కెఒ విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్, క్రొవ్వులు, చక్కెర పదార్థాలు మొదలగు బిడ్డకు కావలసిన సమతుల్య ఆహారం పుష్కలంగా ఉండడమే కాకుండా శిశువుకు బలమైన వ్యాధి నిరోధక శక్తి ముర్రుపాల ద్వారానే లభిస్తుందని అన్నారు. నీళ్ల విరోచనాలు, శ్వాసకోశ, ఎలర్జీ, మలబద్దకం, కడుపు నొప్పి, అంటువ్యాధులు నిరోధించి, బిడ్డ మేధస్సును, మెదడు పనితీ రును, శారీరక అభివృద్ధిని, ప్రతిభను తల్లిపాలవలన వృద్ధి చెందుతాయని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఎఎన్‌ఎం నాగవేణి, ఐసిడియస్ సూపర్వైజర్ ఉమ, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు పట్టించాలని సిడిపిఒ భారతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులతో కలసి పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలను పట్టించాలని, బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. అలాగే నాయక్‌వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, పిడి ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పిలు అమృత, చంద్రకళ, ఎఎన్‌ఎం క్రిష్ణవేణి, సిబ్బంది రెడ్డెమ్మ, అమ్మాజి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.